ఎమ్మెల్సీ కవిత ఉద్యమం వల్లే బీసీ రిజర్వేషన్లు

కె.సాయికార్తీక్ గౌడ్

బడంగ్‌పేట్, మార్చి 19: జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోరాట ఫలితం గానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని జరిగిందని తెలంగాణ జాగృతి విద్యార్థి నాయకుడు కె.సాయి కార్తీక్‌గౌడ్ అన్నారు. రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచడానికి రెండు వేరువేరు బిల్లులను పెట్టడం జరిగిందన్నారు. బీసీల కోసం ఎమ్మెల్సీ కవిత చేసిన ఉద్యమానికి ప్రభుత్వం తలొగ్గిందని తెలిపారు. జాగృతి సాధించిన మరో భారీ విజయంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. సుదీర్ఘకాలంగా దేశంలో అన్ని రకాలుగా బీసీలు వెనుకబడ్డారన్నారు. జర్వేషన్ల కోసం విద్యా ఉపాధి రాజకీయ రిజర్వేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రెండు వేరువేరు బిల్లులను ప్రవేశపెట్టడం స్వాగతిస్తున్నామన్నారు. విద్యా, ఉపాధి, రాజకీయ రిజర్వేషన్లకు కలిపి ఒకే బిల్లు పెడితే బీసీలకు అన్యాయం జరుగుతుందని ముందే గుర్తించి వేర్వేరు బిల్లులు పెట్టాల్సిందేనని డిమాండ్ చేశామని పేర్కొన్నారు. ఈ విజయానికి ఎమ్మెల్సీ కవిత దిక్సూచి అని గుర్తు చేశారు. రిజర్వేషన్లు సంపూర్ణంగా అమలు అయ్యేవరకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని పేర్కొన్నారు. రిజర్వేషన్లు అమలు కోసం బీసీల పక్షాన జాగృతి ఉద్యమం కొనసాగుతుందని అన్నారు. బీసీల పక్షాన నిలబడి ఉద్యమం చేసిన కవితక్కకు బీసీలు ఎప్పుడు రుణపడి ఉంటారని అన్నారు. ఆమె చేసిన పోరాటాన్ని ఎప్పుడు గుర్తుంచుకుంటామన్నారు. బీసీల సమస్యను ఆమె లేవనెత్తకపోతే ఈ ప్రభుత్వం పట్టించుకునేది కాదన్నారు.

ఫిర్యాదు చేసినా స్పందించరా!

- తాగునీటి వృథాపై స్థానికుల ఆగ్రహం
- మంచినీళ్లు దొరక్క జనం ఇబ్బందులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు
- నెలల తరబడి పైపులైన్ లీకేజీలు
- కాలనీవాసుల ఫిర్యాదుపై మౌనం

పైపులైన్ లీకేజీ కారణంగా 9 హిల్స్ కాలనీలో వృథాగా పోతున్న తాగునీరు

బడంగ్‌పేట్, మార్చి 19: అసలే వేసవికాలం. మండుతున్న ఎండలు. భూగర్భ జలాలన్నీ అడుగంటి పోతున్నాయి. నీటి కోసం ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు. అరకొరగా వస్తున్న కృష్ణమ్మ నీళ్లు రోడ్డు పాలవుతున్నా.. ఎవరూ పట్టించుకోవడంలేదని విశ్రాంత ఉద్యోగులు నరసింహ, రాములు కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నెలల తరబడి పైపులైన్ పగిలి వృథాగా తాగునీళ్లు నేలపాలవుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని నైన్ హిల్స్ కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసినా ఇటవైపు కన్నెత్తి చూడటం లేదని విమర్శిస్తున్నారు. హెచ్‌ఎండబ్ల్యూఎస్ అధికారులు ఇక్కడ పైపులైన్లు పగిలిపోతున్నా.. కాలనీల్లో నల్లాలకు బోర్లు బిగించినా పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. నల్ల బిల్లులు కడుతున్నారా లేదా అనే కోణంలోనే వాటర్ వర్క్స్ అధికారులు చూస్తున్నారని కాలనీవాసులు పేర్కొంటున్నారు. నెలల తరబడి మంచినీళ్లు వృథా అవుతున్నా అధికారులు నిమ్మకు నీరేత్తినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. గతంలో రెండు రోజులకు ఒక సారి వచ్చే మంచినీళ్లు వారానికోసారి కూడా రావడం లేదంటున్నారు. ఇప్పటికైనా స్పందించి లీకేజీలు లేకుండా చేయాలని కోరుతున్నారు.

చాలా రోజుల నుంచి..

నరసింహ విశ్రాంత ఉపాధ్యాయుడు

కొన్ని రోజుల నుంచి మంచినీళ్లు నేల పాలవుతున్నాయి. అధికారులకు చాలా సార్లు ఫిర్యాదు చేశాం. ఎవరూ పట్టించుకోవడం లేదు. లీకేజీలు కావడం వలన మాకు సరిగా నీళ్లు రావడం లేదు. నీళ్లతో ఇబ్బంది అవుతుంది. అధికారులు దృష్టి సారించాలి. నీళ్లు వృథా పోకుండా మరమ్మతులు చేపట్టాలి.

వాటర్ వర్క్స్ అధికారుల పరిధి:

ఏఈ వినీల్ గౌడ్

28వ డివిజన్ పరిధిలోని నైన్‌హిల్స్ కాలనీలో లీకేజీ అవుతున్న పైపులైన్ల గురించి వాటర్‌వర్క్స్ అధికారులకు తెలియజేస్తాం. వాటర్ వర్క్స్ అధికారులే పైప్ లైన్ లీకేజీలకు మరమ్మతులు చేయాలి. మున్సిపల్ విభాగానికి ఎలాంటి సంబంధం లేదు. వాటర్‌కు సంబంధించి హెచ్‌ఎండబ్ల్యూఎస్ అధికారులు చూస్తున్నారు. వారి దృష్టికి తీసుకుపోతాను. సమస్య పరిష్కారం చేసేది ఆ విభాగం వారే.

డివిజన్ అభివృద్ధే ప్రధాన ధ్యేయం

కాలనీ సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, మార్చి 19: డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో పూర్తిస్థాయి అభివృద్ధి చేయడమే తన ప్రధాన ధ్యేయమని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. బుధవారం డివిజన్లోని షిర్డీనగర్ కాలనీలో కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని పలు వీధుల్లో సీసీ రోడ్ల సదుపాయం లేకపోవడంతో కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. షిర్డీనగర్ కాలనీలో సీసీరోడ్ల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించాలని వర్క్ ఇన్‌స్పెక్టర్ సురేష్‌కు ఆదేశించారు. నాలుగేండ్లుగా ఎన్నడూ లేని విధంగా డివిజన్ అభివృద్ధి చేశామని చెప్పారు. రానున్న రోజుల్లో కూడా మరింత అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు వీరబాబు, నర్సింహా, రవి, శేఖర్, రామకృష్ణ, లక్ష్మణ్, లింగయ్య, ప్రవీణ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన

సింగరేణికాలనీలో సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్వేత

సైదాబాద్, మార్చి 19: సింగరేణి కాలనీలోని రోడ్డు నంబర్-14లో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులను నాణ్యతతో చేయాలని కాంట్రాక్టర్లకు, ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ ఏఈ శిరీష, జలమండలి అధికారి శ్రీనివాస్, బస్తీ వాసులు ఖాదిర్, నేతాజీ నాయక్, సువర్ణ, గణేష్‌నాయక్ పాల్గొన్నారు.

వేసవిలో స్విమ్మింగ్ పూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

వనస్థలిపురం, మార్చి 19: సచివాలయనగర్ కాలనీలో ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. చలికాలంలో మూసివేసిన స్విమ్మింగ్ పూల్‌ను వేసవి రావడంతో బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలను ఇక్కడికి తీసుకురావాలని సూచించారు. ఈత నేర్చుకోవడం వల్ల ఎన్నో లాభాలు ఉంటాయన్నారు. క్రీడ సంస్కృతిక రంగాల్లో తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు. గురువారం ఉదయం 6 నుంచి 10 గంటల వరకు సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ స్పోర్ట్స్ ఇన్స్ట్రక్టర్ వెంకట్‌రెడ్డి, ఇంజినీరింగ్ విభాగం ఏఈ రాజ్‌కుమార్, సచివాలయ నగర్ కాలనీ అధ్యక్షుడు కూర్మారావు, ఎన్జీవోస్ అసోసియేట్ ప్రెసిడెంట్ పంపన వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

జైళ్ల శాఖ క్రీడాపోటీలకు క్రీడా సామగ్రి పంపిణీ

జైళ్లశాఖ అధికారులకు క్రీడా సామగ్రిని అందజేస్తున్న రాష్ట్ర జైళ్లశాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా తదితరులు

సైదాబాద్, మార్చి 19: తెలంగాణ జైళ్లశాఖ ఆధ్వర్యంలో వచ్చే నెల జరిగే ఆరో ఖైదీల స్పోర్ట్స్-కల్చరల్ మీట్-2025ను పురస్కరించుకొని క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. చంచల్‌గూడ జైళ్ల శాఖ సికా కార్యాలయ ఆవరణలో బుధవారం జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ఖైదీల జీవితాల్లో మార్పులను తీసుకొని రావడానికి అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని, వారికి క్రీడా, సాంస్కృతిక పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఖైదీలను ప్రోత్సహించటం ద్వారా వారిలో మానసిక పరివర్తనలో మార్పులు తీసుకొని రావటానికి దోహదపడుతుందన్నారు. క్రీడలు మానసిక, ఉల్లాసంతో పాటు మానసిక, శారీరక దారుఢ్యం పెంపొందించటానికి దోహదపడుతాయన్నారు. స్పోర్ట్స్, కల్చరల్ మీట్‌ను పురస్కరించుకొని సులభతరంగా ప్రాక్టిస్ చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా జైళ్ల నోడల్ అధికారుల పర్యవేక్షణలో క్రీడా పరికరాలను అందజేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జైళ్ల నుంచి 55 మందిని నాలుగు ప్లాటూన్లుగా విభజించి, నాలుగు లక్షల 37వేల 522 రూపాయల విలువైన వివిధ రకాలకు చెందిన క్రీడా పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జైళ్లశాఖ అధికారులు వై.రాజేశ్, మురళీ బాబు, డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న మద్ది సబితా రాజశేఖర్‌రెడ్డి

బడంగ్‌పేట్, మార్చి19: బాలాపూర్ మండల పరిధిలోని మామిడిపల్లిలో ప్రభుత్వ భూములు, చెరువులు, దేవాలయ భూములు వివిధ కంపెనీల పేరుతో వచ్చి కబ్జా చేస్తున్నారని మాజీ కార్పొరేటర్ మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు, ఆర్డీవో, బాలాపూర్ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. స్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేసి పక్కన ఉన్న వెంచర్లో కలుపుకున్నారని ఆరోపించారు. సర్వే నెంబర్ 10 లో, సర్వే నెంబర్ 141 లో ఉన్న ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. నల్లవాగును అడ్రస్ లేకుండా చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ అవసరాల కోసం ప్రభుత్వ భూమి లేకుండా చేశారని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను ఎలాగైనా కాపాడాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో తెలిపారు. దేవాలయ భూములను సైతం వదలడం లేదన్నారు. ప్రభుత్వ భూములను కాల్ చేయడానికి కంకణం కట్టుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు పట్టించుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

పార్కులను పరిశుభ్రంగా ఉంచాలి

ఏపీఏయూ కాలనీలోని పార్కును పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ

సైదాబాద్, మార్చి 19: కాలనీలాల్లో పారిశుధ్య నిర్వహణ పనులను సక్రమంగా నిర్వహించాలని సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆమె పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులు పనులను సక్రమంగా చేసినప్పుడే కాలనీలు శుభ్రంగా ఉంటాయన్నారు. పార్కుల్లో అడ్డదిడ్డంగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించాలని హార్టికల్చర్ సిబ్బందిని ఆదేశించారు. ఏపీఏయూ కాలనీ పార్కును సందర్శించి సౌకర్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఏయూ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాడిగల విజయభాస్కర్‌రెడ్డి, కార్యదర్శి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చలో పార్లమెంటును జయప్రదం చేయాలి

చలో పార్లమెంటును విజయవంతం చేయాలని నినాదాలు చేస్తున్న సీఐటీయూ నాయకులు

మన్సూరాబాద్, మార్చి 19: రవాణా రంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 24న నిర్వహించనున్న చలో పార్లమెంటును జయప్రదం చేయాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కీసర నర్సిరెడ్డి కోరారు. రవాణా రంగాన్ని రక్షించుకునేందుకు ఈనెల 24న నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కేంద్ర కమిటీకి మద్దతుగా బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో హయత్‌నగర్ నుంచి గుంటూరు వెళ్లే మార్గంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కీసర నర్సిరెడ్డి మాట్లాడుతూ డీజిల్ ధరలు, బీమా ప్రీమియం, టోల్ చార్జీలను వెంటనే తగ్గించి రవాణా రంగంపై ఆధారపడ్డ కార్మికులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రవాణా రంగంపై ఆధారపడ్డ వారిని రక్షించేందుకు 2019లో ప్రవేశపెట్టిన మోటర్ వాహనాల సవరణ చట్టాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్‌ల ఉపసంహరణతో పాటు పలు డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న చలో పార్లమెంటును జయప్రదం చేసేందుకు కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే రాములు, నక్క అశోక్, జూపల్లి కృష్ణ, గౌని ప్రవీణ్, శ్రీహరి, బసవరాజు, గంగాదేవి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రామాలు ఆపాలి

విలేకరుల సమావేశంలో

మాజీ కార్పొరేటర్ రామావత్ పద్మ

ఎల్బీనగర్, మార్చి 19: హసీనాపురం కార్పొరేటర్ సుజాత ఏడుపు డ్రామాలు ఆపి అభివృద్ధిపై దృష్టి సారించాలని మాజీ కార్పొరేటర్ రామావత్ పద్మ హితవు పలికారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సుజాత గురించి ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని అన్నారు. ఆమె నాలుగేండ్ల రాజకీయ జీవితంలో మూడు పార్టీలు మారారని ఎద్దేవా చేశారు. బీజేపీలో కుళ్లు రాజకీయాలు చేస్తుంటే ఆ పార్టీ నాయకులు మందలించారని, దాంతో బీఆర్ఎస్‌లోకి వచ్చారన్నారు. బీఆర్ఎస్‌లో కూడా ఆమె తీరు మారకపోవడంతో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో పాటు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మందలించినా మారలేదని తెలిపారు. దీంతో అవినీతి పరులకు అడ్డా అయన కాంగ్రెస్ పార్టీలో చేరారని అన్నారు. ఆమెకు షాడో కార్పొరేటర్లుగా చంద్రశేఖర్‌రెడ్డి, వంగ మధుసూదన్‌రెడ్డి, ధర్నల్లి రాజశేఖర్‌రెడ్డి ఉన్నారన్నారు. ఆమె ఏడుపు డ్రామాలకు ఆస్కార్ అవార్డు ఇవ్వవచ్చన్నారు. కనీసం ప్రోటోకాల్ పాటించకుండా అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై రాజకీయ కక్షతోనే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశా రు. కార్పొరేటర్ తీరు మారకుంటే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో హస్తినపురం డివిజన్ నాయకులు శ్రీనివాస్ నాయక్, డివిజన్ అధ్యక్షుడు సత్యంచారి, మాజీ అధ్యక్షులు రఘుమరెడ్డి, నాయకులు సయ్యద్ పాషా, రెడ్డిమాల కృష్ణ, శ్రీనివాస్, బుజ్జి గోపాల్, లాలూ నాయక్, రమేష్ నాయక్, విష్ణు, శ్రీను ముదిరాజ్, మోతిలాల్ నాయక్, నరేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్ల అద్దాలు

సికింద్రాబాద్: సీతాఫల్‌మండి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు యూపీఎచ్‌సీ డాక్టర్ ఇషాక్ కళ్లద్దాలు పంపిణీ చేశారు. బుధవారం మెట్టుగూడ డివిజన్ విద్యా విహార్ పాఠశాలలో విద్యార్థులకు కళ్ళ అద్దాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఫణి కుమారి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాగు నీటి సమస్య రాకుండా చూడాలి

కొత్తగూడలో తాగునీటి వనరులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ సరిత

కందుకూరు, మార్చి 19: వేసవికాలంలో తాగునీటి సమస్య రాకుండా ఆయా పంచాయతీల కార్యదర్శులు కృషి చేయాలని ఎంపీడీఓ బానోతు సరిత తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కొత్తగూడ గ్రామంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ జగన్మోహన్‌రెడ్డితో కలిసి తాగునీటి సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలతోపాటు పలు విషయాలను తెలుసుకొని వాటర్ ట్యాంకుల వద్దకు వెళ్లి పరిశీలించారు. ట్యాంకు ద్వారా ఇంటింటికీ సరఫరా అయ్యే పైపులైను వద్ద కొంతమంది వ్యక్తులు కొన్ని ప్రాంతాలకు వెళ్లకుండా చూస్తున్నారని ఆమె దృష్టికి తెచ్చారు. అలాంటి పొరపాట్లు జరగకుండా తీసుకోవాలని కార్యదర్శికి సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 35 గ్రామపంచాయతలతో పాటు అనుబంధ గ్రామాల్లో ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్త వద్దని చెప్పారు. ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి పైపులైన్ ఎక్కడ కూడా లీక్ కాకుండా చూసుకోవాలన్నారు. అనుకోని పరిస్థితిలో మిషన్ భగీరథ నీరు రానట్లయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. మోటర్లు, స్టాటర్లు సిద్ధంగా ఉంచుకోవాలి అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో తాగునీటి సమస్య రావద్దని సూచించారు. గత ఏడాది జరిగిన పొరపాట్లను పునరావృతం కాకుండా చూడాలని చెప్పారు.

మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం చేయవద్దని ఆమె సూచించారు. కొత్తగూడలో పంచాయతీ వన నర్సరీని పరిశీలించారు. వచ్చే వర్షాకాలంలో మొక్కలు నాటడానికి సిద్ధంగా ఉంచాలని తెలిపారు. తొలకరి వర్షాలు కురిసే నాటికి ప్రతి నర్సరీలో మొక్కలు సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు. మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లు ఆమోదంతో సంబురాలు

బడంగ్‌పేట్‌లో సంబురాలు జరుపుకుంటున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

బడంగ్‌పేట్, మార్చి 19: అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం పొందిన సందర్భంగా మహేశ్వరం మండలంలో, బాలాపూర్ మండలంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి సంబురాలు చేసుకున్నారు. బడంగ్‌పేట్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బుర్ర రవి మాదిగ, మస్కూరి సుధాకర్, అదిలా అమ్రేష్, జొన్నాడ యాదయ్య, బోయిని ఎల్లన్న, డీకే నరసింహ, పుట్టగల రాము, వంక ఉపేందర్, విజయ్ గట్టు బాలకృష్ణ, చిత్రం శీను, భాస్కర్, లక్ష్మణ్, శంకర్, మహిళా నాయకురాలు, ఇంద్ర, అరుణ, లావణ్య పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు రావుగల్ల బాబు మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్టుగాళ్ళ ప్రశాంత్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ, మహేశ్వరం మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ, మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ, మాజీ మండల అధ్యక్షులు ఎర్ర నవీన్ మాదిగ, తొంట జంగన్న మాదిగ, శేఖర్ మాదిగ, నర్కూడ అర్జున్ మాదిగ, అధిరల స్వామి మాదిగ, తిరుమలి యాదయ్య, ఎర్ర శేఖర్, మహేష్ మాదిగ, శివ మాదిగ, నవీన్ మాదిగ, అర్జున్ మాదిగ, బక్కని రాజు మాదిగ, నారాయణ మాదిగ, రాకేష్ మాదిగ, చంద్రయ్య మాదిగ, అనిల్ మాదిగ, నాగరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం కబ్జాకు యత్నం

ఆర్కేపురం, మార్చి 19: ఆర్కేపురం డివిజన్ చిత్రా లేఅవుట్ కాలనీలో హెచ్‌ఎండీఏకు సంబంధించిన విలువైన ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని ఆ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా కోర్టు పక్కన హెచ్‌ఎండీఏ 1999లో 28 ఎకరాల విస్తీర్ణంలో లేఅవుట్ చేసింది. 53 ఓపెన్ ప్లాట్లను చేసి, సుమారు 1000 ఫ్లాట్లతో కూడిన 50 అపార్ట్మెంట్స్ భవనాలను నిర్మించి వివిధ గ్రూప్ హౌసింగ్ డెవలపర్లకు 2003-24లో బహిరంగ వేలంలో విక్రయించారు. లేఅవుట్ సమయంలో ఉత్తరం వైపు 3000 చదరపు గజాల భూమిని కమ్యూనిటీ హాల్, సామాజిక కార్యక్రమాల కోసం ఖాళీ స్థలాన్ని వదిలేశారు. ఇటీవల పక్కనే నివాసముండే ఎన్టీఆర్‌నగర్ బంజారా బస్తీవాసులు ఆ స్థలాన్ని కబ్జా చేసి అక్కడ సేవాలాల్ మహారాజ్ ఆలయాన్ని నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని చిత్రలే అవుట కాలనీవాసులు తెలిపారు. ఈ విషయంపై హెచ్‌ఎండీఏ కమిషనర్, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్, సరూర్నగర్ ఉప కమిషనర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతున్నారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాల పరిశీలన

బడంగ్‌పేట్, మర్చి 19: ఈ నెల 21 నుంచి జరగవలసిన పదో తరగతి పరీక్ష కేంద్రాలను బాలాపూర్ తహసీల్దార్ ఇందిరాదేవి, డీటీ మహిపాల్‌రెడ్డి సందర్శించారు. కేంద్రాల్లో ఉన్న సమస్యలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్స్, లైట్లు, ఫ్యాన్లు, సీసీ కెమెరాలు, ఫర్నిచర్ వంటి వాటిపై ఆరా తీశారు. ఎలాంటి సమస్యలు లేకుండ చూస్తున్నామని అన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 21 ఉదయం 9.30 నుంచి 12.30 గంటల వరకు పరీక్ష సమయం ఉంటుందన్నారు. విద్యార్థులకు మంచినీటి సౌకర్యం వంటివి కల్పించవలసిన అవసరం ఉందన్నారు. మండల పరిధిలో 19 పరీక్ష కేంద్రాలను పరిశీలించినట్లు తెలిపారు. ఎక్కడైనా సమస్య ఉంటే మరోసారి పరిశీలిస్తామన్నారు.

నాదర్‌గుల్ లో ఉన్న పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ ఇందిరాదేవి, డీటీ మహిపాల్‌రెడ్డి

అన్ని వర్గాల సంక్షేమానికి నిరంతర కృషి

కందుకూరు, మార్చి 19: అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేసినట్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ కృష్ణా నాయక్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ శ్రీశైలం రహదారిపై మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సొడపు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,సామాజిక వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించడం రాజీవ్ యువ వికాసం పేరుతో రూ.600కోట్లతో ఐదు లక్షల మందికి స్వయం ఉపాధి కల్పించనుండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటేష్, మాజీ జెడ్పీటీసీలు ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, మండల కోఆర్డినేటర్ ఎండీ అఫ్జల్‌బేగ్, డైరెక్టర్లు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రశాంత్‌కుమార్, యుగేందర్‌గౌడ్, చిర్ర సాయిలు, ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, కృష్ణ, శేఖర్, అజీజ్, శ్రీశైలం, బాబు, జగదీష్, శ్రీనివాస్‌గౌడ్, నవీన్, ఫయాజ్, జగదీష్, కుమార్, చెన్నయ్య, సచిన్ కృష్ణ కుమార్ అజారుద్దీన్ కుమార్ సురేష్, బాబు, అనిల్, ప్రశాంత్ పాల్గొన్నారు.

2018 పరిశోధక విద్యార్థుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించండి

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని 2018 బ్యాచ్ పరిశోధక విద్యార్థుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని విద్యార్థులు కోరారు. ఈ మేరకు వారు బుధవారం ఎమ్మెల్యే కోణంనేని సాంబశివరావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ ఈ నెల 20లోపు నిర్ణయం ప్రకటించి విద్యార్థులపై ఒత్తిడిని తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల మెస్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చే